# IHS-Aurodarshan Trust

Pochamral Vill., Medak District, Telangana

ప్రొఫెసర్ V. Madhusudan Reddy గారి ప్రేరణాత్మక స్వప్న సాకారమే ఈ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ స్టడీ ఆరోదర్శన్ ట్రస్ట్.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ స్టడీ స్థాపకులు ప్రొఫెసర్ V. Madhusudan Reddy తూర్పు మరియు పాశ్చాత్య తత్వశాస్త్రాలలో ప్రముఖ పండితులు. ఆయన శ్రీ అరవిందులు మరియు మదర్ పట్ల వినమ్ర భక్తి కలవారు. 1949లో ఆయనకు శ్రీ అరవిందుల దర్శనం లభించగా, ఆ సంఘటన ఆయన జీవితం మరియు కార్యపథాన్ని పూర్తిగా మార్చింది. అప్పటి నుండి ఆయన తన సంపూర్ణ జీవితాన్ని శ్రీ అరవిందుల దృష్టి మరియు భావజాలాన్ని భారతదేశంలోనే కాక విదేశాలలో కూడా ఉపన్యాసాలు, సమావేశాలు మరియు గ్రంథరచనల ద్వారా వ్యాప్తి చేయడానికి అంకితం చేశారు.

యునెస్కో మరియు ఫుల్‌బ్రైట్ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఫెలోషిప్‌లతో ఆయన విస్తృతంగా పర్యటించారు. తూర్పు మరియు పాశ్చాత్య దేశాలలోని ప్రముఖ జ్ఞానకేంద్రాలను సందర్శించి, ప్రతి సందర్భంలోనూ శ్రీ అరవిందుల మానవ ఏకత్వ దృష్టిని వివరిస్తూ ప్రచారం చేశారు. ఆయనకు తత్వశాస్త్రం కేవలం మేధోపరమైన సిద్ధాంతం మాత్రమే కాక, దైవాన్ని చేరుకునే ఒక మార్గం.

ప్రఖ్యాత విద్యావేత్తగా ఆయన అనేక విద్యా ప్రాజెక్టులను ఆలోచించి శ్రీమాత సమక్షంలో సమర్పించారు. శ్రీమాత వాటిలో చాలా ప్రాజెక్టులకు అనుగ్రహపూర్వకంగా ఆమోదం తెలుపి ఆశీర్వదించారు. నేడు ఆ దూరదృష్టి ఫలితాలను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ స్టడీ ద్వారా జరుగుతున్నా ఎన్నో కార్యక్రమాలు మనం చూస్తున్నాము.

శ్రీ అరవిందులు మరియు శ్రీమాత వారి తత్వబోధనల ఆదర్శాలతో ఆధ్యాత్మిక దృష్టిని పరిచయం చేసి, వాటి ఆచరణ ద్వారా వ్యక్తి మరియు సమాజ సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు, ఆధ్యాత్మిక దృక్పథంతో కూడిన విద్య, అంతర్ముఖ చింతన, స్వీయ అవగాహన మరియు స్వీయ వికాసానికి ఇది ఒక ప్రేరణాత్మక వేదిక .

**ట్రస్ట్ క్రింది అంశాలపై నిరంతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నది**

- సేంద్రియ వ్యవసాయం (Organic Farming) – సహజ మరియు సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి పద్ధతులను పరిచయం చేయడం
- సమగ్ర ఆరోగ్యం (Holistic Health) – శారీరక, మానసిక, భావోద్వేగ మరియు ఆధ్యాత్మిక ఆరోగ్య అభివృద్ధి కోసం అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం.
- నైపుణ్యాభివృద్ధి (Skill Development) – పరిసర గ్రామాలలో నివసించే ప్రజలకు ఉపాధి అవకాశాలు మరియు స్వయం సమృద్ధి పెంపొందించుటకు శిక్షణ మరియు సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలను అందించడం.

# 🌱 రైతు సదస్సుకు ఆహ్వానం 🌱

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ స్టడీ – ఆరోదర్శన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రైతు సదస్సుకు మన రైతు సోదరులందరికీ ఆత్మీయ ఆహ్వానం

ఈ సదస్సులో:

- సేంద్రియ / సహజ (Organic) వ్యవసాయం ప్రాముఖ్యత
- తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధానాలు
- శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ నిపుణులతో ప్రత్యక్ష సంభాషణ

[కృషి విజ్ఞాన కేంద్రం, తునికి మరియు వ్యవసాయ శాఖ]

- విజయవంతమైన రైతుల అనుభవాలు వంటి అంశాలపై అవగాహన కల్పించబడుతుంది.

రైతులు, యువత మరియు వ్యవసాయంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నాము

Date: 29-05-2026

Time: 9:00 am

వేదిక: ఆరోదర్శన్ ట్రస్ట్ - పోచంరాల్ గ్రామం, హవేలీ ఘనపూర్ మండలం, మెదక్ జిల్లా



